

An Accomplished Author With World-Wide Releases Of Two Of His English Novels "The Enemy of the Mankind" and "The Dictator of the Dark"

## సూర్యదేవర రామ్ మోహన రావు

AUTHOR OF HIGHEST NUMBER OF NOVELS IN TELUGU



# నా భార్య కొడుకు

తెలుగులో అత్యంత ఎక్కువ సోషల్ నవలలు రాసి రికార్డ్ సృష్టించి
125 వ నవలకు చేరువవుతున్న మీ అభిమాన రచయిత
The Number One Best Selling Author

# సూర్యదేవర రామ్మోహనరావు

# నా భార్య కొడుకు

మోడల్ పబ్లికేషన్స్

**NA BHARYA KODUKU**

(Direct Noves)

By

**SURYADEVARA RAM MOHANA RAO**

Sri Venkata Anantha Sai Nilayam

Flat No.63, Road No.71

Navanirman Colony, Jubilee Hills

Hyderabad - 500 096

E-mail : suryadevaranovelist@gmail.com

www.suryadevararammohanrao.com

www.suryadevaranovelist.com.

Published by:

**MODEL PUBLICATIONS**

Edition : **2016**

Price :

**₹. 150-00**

Cover Design :

**DURGA RAO**

Printers :

Vijayawada.

# నా భార్య కొడుకు

"సార్...."

పిలిచాననుకున్నదామె.

కాని అతడి నుదుటిమీదున్న

గీతల్ని చూసిన ఆమె నోట్లోని

మాట పెదవులుదాటి రాలేదు.

అతడి నుదుటి మీది గీతలు అతడి మనోభావాలను తెలియ జేస్తున్నాయి.

ఆ క్షణాన అతడి కళ్ళు మూతలుపడి వున్నాయి.

కాని ఆలోచనలు నెమరువేస్తున్నాయి. చేతిలోని విస్కీగ్లాసు కొద్దిగా ఖాళీ అయింది.

## 'ఓల్డ్‌మాంక్' అతడి ఫేవరెట్ డ్రింక్.

అతి ముఖ్యమయిన నిర్ణయాలు తీసుకునేముందు 'ఓల్డ్‌మాంక్' సిప్‌చేస్తూ, అతడలా తన ప్రైవేటు రూములో ఆలోచనల్లో కూరుకుపోవడం కొత్తకాదు. అటువంటి సమయాలలో తననెవరూ డిస్టర్బ్ చేయకుండా బయట రెడ్‌లైట్ వేస్తాడు. కాని ఈ రోజున కావాలని రెడ్‌లైటు వేయలేదో లేక మర్చిపోయాడోగాని లైటు వెలగడంలేదు.

అతడు తాగేమందు దగ్గర్నించి అతడు తీసుకునే నిర్ణయాలవరకు ప్రతిదానికీ ఏదోఒక స్పెషాలిటి ఆపాదించడం అతడి స్పెషాలిటీ. అతడు తాగే సిగార్, ధరించే దుస్తులు, ఆ గది ఫ్లోరింగ్‌కున్న జపనీస్ తివాచి డోరు కర్టెన్సు, ఎదురుగా ఫ్లవర్‌రేజ్‌లోని ఫ్లవర్స్ చూపరుల్ని ఎంతగా ఆకట్టుకుంటాయో ఆరడుగుల అతడి భారీ శరీరం అంతగా ఆకట్టుకుంటుంది.

అతడి పేరు ఎం.వి. అయ్య-నూటికి నూరుపైసల తెలుగువాడు-అసలు పేరు వెంకట్రామయ్య. ఇంటిపేరు మాదాల. కృష్ణాజిల్లాలోని పెనమలూరు వారి స్వగ్రామం. కాని చాలామంది - మద్రాసు, బొంబాయి, కాలికట్, కలకత్తా, ఢిల్లీ లోనివారు మొదట్లో 'అయ్యర్' అనుకునేవారు. కాని ఇప్పుడు ఆ ప్రమాదం తొలగిపోయింది. 'అయ్య' అన్నది వాణిజ్యవర్గాలకే కాదు, అధికారులకి కూడా బాగా తెలిసినపేరు. ప్రస్తుతం రాజకీయరంగంలో సంచలన తారగా ఎన్టీఆర్ తెలుగువారికి ఎంతటి గణనీయమైన గుర్తింపు, గౌరవం తీసుకొచ్చారో వాణిజ్య రంగంలో మాదాల వెంకట్రామయ్య అంతటి గుర్తింపు, గౌరవం తీసుకొచ్చారు.

బొంబాయిలోని జుహుబీచ్ ప్రాంతంలో వున్న ఎనిమిది అంతస్థుల భవనం అది. ఆ భవంతికి రెండు ప్రత్యేకతలున్నాయి. ఒకటి-జనసమ్మర్ధం ఎక్కువగా వుండి వాణిజ్య వర్గాలతో కిటకిటలాడిపోయే బొంబాయి మహానగరంలో ప్రకృతికాంత నుదుటి బొట్టులా అందంగా, ప్రశాంతంగా, ఆహ్లాదకరమయిన వాతావరణంలోనున్న ఏకైక కమర్షియల్ కాంప్లెక్సు అదే! రెండు-బొంబాయివంటి మహానగరంలో అయిదారు గదులున్న ఆఫీసులు అనేకం వున్నాయి. కాని నలభై గదులున్న ఆఫీసులు అనేకం వున్నాయి. కాని నలభై గదులున్న ఫుల్‌ఫ్లోర్ ఆఫీసు వెంకట్రామయ్యదే!

అతడి చేతిలోని గ్లాసు ఖాళీ అవుతోంది. అతడి అలోచనలు పదునెక్కు తున్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన కాష్యూనట్ ఫ్రైచేసి అతని టేబుల్ మీదున్నది. కిటికీ తెర తొలగించి బయటికిచూసాడు. అక్కడక్కడ మేఘాలు దూరంగా కనబడుతున్నాయి. ఆవి వేగంగా కదుల్తున్నాయి.

అదే అదనుగా తీసుకొని, "సార్...." అని పిలిచిందామె.

సమాధానంగా ఖాళీగ్లాసు ఆమె ముందుకు జరిపాడు.

ప్రపంచ పటంలో అతి పెద్ద దేశాలలో ఒకటిగా చెప్పబడే భారతదేశం పేదదేశంగానే చాలామందికి తెలుసు. భారతదేశంలో "హీరో సైకిల్" పేరు, "నిర్మా" డిటర్జెంట్ పేరు విననివారు ఉపయోగించనివారు చాలా తక్కువ మంది. వినియోగదారుడికి సైకిల్ ధర, డిటర్జెంట్ సోపు నాణ్యత ముఖ్యంగాని వాటి తయారీదారుడెవ్వరు అన్నది అంత ముఖ్యంగాదు. ఆ వ్యక్తి మాదాల వెంకట్రామయ్య - ఏం.వి.అయ్య.

*  *  *  *  *

పౌండ్రికునివలె నుదుట విబూది రేఖలు-పట్టు పీతాంబరం ధరించి సుబ్రహ్మణ్యస్వామి విగ్రహం ముందు తన్మయత్వంతో కీర్తిస్తున్నాడు వడయారు.

అతడి మెడలోని రుద్రాక్షమాల-

నిత్యం చన్నీటి స్నానం, ఒకపూట భోజనం-శాఖాహారం, దీక్షలు-వ్రతాలతో శుష్కించిన శరీరం, పట్టు వస్త్రధారణ, సువర్ణఛాయతో, ప్రశాంత వదనంతో దైవసన్నిధిలోనున్న ఆయనను చూస్తే ఎవరయినా అప్రయత్నంగా చేతులు జోడిస్తారు.

బాహ్యప్రపంచంతో తనకు సంబంధం లేదన్నట్టు దైవసన్నిధిలోనున్న ఆయన ఏ క్షణంలో బయటకు వస్తాడా అని ఒకరు కాదు ఇద్దరు కాదు ముగ్గురు ఆయనకోసం ఎదురుచూస్తున్నారని ఆయనకు తెలియదనుకోవడం పొరపాటు-అన్నిటికన్నా పూజాకార్యక్రమం ఆయనకు ముఖ్యం. సుబ్రహ్మణ్య స్వామి పూజ పూర్తికానిదే ఆయన మంచినీళ్ళు కూడా ముట్టరు- ఏ విషయమూ మాట్లాడరు. ఈ పూజా కార్యక్రమానికి కూడా నిర్దుష్టమైన వేళలున్నాయి. ఆ విషయం తెలిసిన అతడి స్టెనోలు, సెక్రటరీలు గడియారాలవైపు ఓరకంట చూస్తూ వడయారు ఆఫీసురూములో కూర్చున్నారు.

*  *  *  *  *

ఆ ఇంటిపోర్చ్‌చూస్తేచాలు, ఆ ఇంటిని-ఆ ఇంట్లోనివార్ని అంచనా వేయవచ్చు. పోర్చ్‌లో ఆగివున్న లేత గులాబీరంగు రోల్స్‌రాయిస్ కారు మీద సూర్యకిరణం అందంగా మెరిసి తప్పుకుంటోంది. వరండా అంచున వరుసగా కుండీలున్నాయి. పాలరాయి తెల్లగా మెరుస్తోంది. మెయిన్‌రోడ్ తెరుచుకొని లోపలికి అడుగుపెట్టగానే మంచు సముద్రమని భ్రమింపజేసే తివాచీ నేలమీద పరచివుంది. ఆ హాల్‌కు ఓ మూల చాక్‌లెట్ కలర్ సోఫాలున్నాయి. మరోమూల బిర్లామందిర్ గర్భగుడిలో దర్శనమిచ్చే పాలరాతి విగ్రహాన్ని పోలిన విగ్రహ ముంది. ఆ విగ్రహం అయిదడుగుల పొడవుంది. దానికున్న వెండి తాపడం కన్‌సీల్డ్‌లైటింగ్‌లో అందంగా మెరుస్తోంది. సెంట్రల్లీ ఎయిర్ కండిషన్డు అయిన ఆ హాలులో సున్నితమైన పరిమళం వ్యాపిస్తోంది. ఆ హాలుకి అంటిపెట్టుకుని స్మాల్ కారిడార్. ప్రక్కనే ఓ బెడ్‌రూమ్. చాలా పెద్దదయిన ఆ గది అందంగా వుంది. వుడెన్ ఫర్నిచర్, రాక్స్, కార్డ్‌లెస్‌ఫోన్లు రెండు, ఇంటర్‌కమ్, స్టీరియో రికార్డ్‌ప్లేయర్ కమ్ టేప్‌రికార్డర్... ఎవరో మనస్తత్వవేత్త అన్నట్టు గదినిబట్టి ఆ గదిలో వుంటున్న వ్యక్తిని అంచనా వేయవచ్చు. అంతకుమించి ఇంపోర్టెడ్ ఎయిర్ కండిషనర్, పొందికయిన బెడ్ ఆ గదిలో వుంటున్న వ్యక్తి లగ్జరీని తెలియజేస్తున్నాయి.

ఆ గది యజమానురాలి పేరు కావ్య... వడయారు ఏకైక కుమార్తె. ఢిల్లీ యూనివర్శిటీలో ఎమ్.బి.ఏ. పూర్తిచేసింది. తండ్రి వ్యాపారంలో చేదోడు వాదోడుగా వుంటున్న ఆమె ఆ క్షణాన బాత్‌రూములో వుంది. బెడ్ రూమ్‌లో వున్న టేప్ రికార్డర్‌కి బాత్‌రూమ్‌లో స్పీకర్ కలపబడి వుంది. బాత్‌టబ్‌లో పన్నీరు కలిపిన గోరువెచ్చని నీళ్ళలో జలకాలాడుతున్న ఆమె స్పీకర్‌నుంచి మంద్రంగా వినిపిస్తున్న జేసుదాసు పాటలు వింటోంది. అప్పుడు ఇంటర్‌కమ్ మోగింది- ఆమె స్వప్నం భగ్నమయింది. ఆ ఫోను చేసింది తండ్రి వడయారు. విషయం వింటూనే తటాలున బాత్‌టబ్‌నుంచి లేచింది. టవలుతో శరీరం తడిఅద్దుకుంది. తడిపొడిగావున్న తువ్వాలుని హేంగర్‌కి తగిలించి అలాగే డ్రెస్సింగ్ టేబుల్ దగ్గరకు నడిచింది.

*   *   *   *   *

గిన్నీస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటుచేసుకున్న ఇండస్ట్రియలిస్ట్సలు భారతదేశంలో వున్నారంటే నమ్మకశ్యంగా వుండకపోవచ్చు. కాని ఇది అక్షరసత్యం. భారతదేశానికి ఆ ఘనత సంపాదించిపెట్టిన సంస్థ “హీరో సైకిల్” నిర్మాణసంస్థ-గుజరాత్ సైకిల్స్, 1956లో లూథియానాలో ప్రారంభమయిన ఈ సంస్థ అతి సాధారణమయింది. కేవలం రెండు దశాబ్దాలలో సైకిల్స్ ఉత్పత్తిలో ప్రపంచంలో ప్రథమ స్థానం వహిస్తుందని ఆ రోజున ఏ ఒక్కరూ ఊహించలేదు. అమెరికాకు చెందిన హఫ్ఫీకార్పోరేషన్ సాలుసరి 200 కోట్ల సైకిళ్ళు ఉత్పత్తి చేస్తుంటే గుజరాత్ సైకిల్స్1985 నాటికి 203 కోట్ల సైకిళ్ళు ఉత్పత్తి చేసి ప్రపంచ పఠంలో కీర్తిబావుతాను ఎగురవేసింది. ప్రపంచ వ్యాప్తంగా సంవతసరానికి 9000 కోట్ల సైకిళ్ళు ఉత్పత్తి అవుతుంటాయి. అమెరికా, చైనా, రష్యా, జపాన్, తైవాన్, ఇటలీ దేశాల పోటీకి తట్టుకోవడమేగాక ‘నెంబర్ వన్’ స్థానాన్ని నిలుపుకోవడానికి మనవారు చేసిన కృషి శ్లామనీయం. భారతదేశానికే గర్వకారణమయిన ‘గుజరాత్ సైకిల్స్’ సంస్థలో మేజర్ షేర్‌హోల్డర్ ఎం.వి. అయ్య విజయరహస్యం అందరికీ తెలిసినదే. సగటు మనిషికి నిత్యావసర వస్తువు, వీలయినంత చౌకగా అందజేయడం! సగటుమనిషి సాధారణంగా ఫ్యాన్సీ-లగ్జరీ వస్తువుల కొనుగోలు చేయడు. వస్తువు ధరకి, మన్నికకు ప్రాధాన్యత ఇస్తాడు. ఈ రెండు విషయాలలో ఒక పర్యాయం సగటు మనిషిని ఒప్పించగలిగితే ఇహ ఆ వస్తువుకి ఎక్కడ లేని ప్రచారం, ఆదరణ లభిస్తుంది. ఇదే సూత్రాన్ని డిజర్జెంట్స్ విషయంలోకూడా అనుసరించటం జరిగింది. ఆ డిటర్జెంట్- “నిర్మా” వాషింగ్ పౌడరు, వాషింగ్ సోపు 1987 లెక్కల ప్రకారం సంవత్సరానికి 460 కోట్ల విలువయిన 5,50,000 టన్నుల వాషింగ్ పౌడర్, కేక్ ఉత్పత్తిచేసి డిటర్జెంట్ ఇండస్ట్రీలో మకుఠంలేని మహారాజులయిన ప్రాక్టెర్ అండ్ గేంబుల్, లివర్ బ్రదర్స్ అధిపత్యాన్ని త్రోసిరాజింది. ఈ సంస్థలోకూడా మేజర్ షేర్ హోల్డర్ ఎం.వి. అయ్య.

దీనితో జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక రంగంలో మాదాల వెంకట్రామయ్యకి చక్కనిగుర్తింపు, గౌరవం అభించాయి. అతడి అభిప్రాయాలను, ఆలోచనలకు, పథకాలకు ఎంతో విలువ ఇస్తున్నారు.

అంతర్జాతీయ పారిశ్రామిక రంగంలో అనతికాలంలోనే పోటీదారుల్ని ఎం.వి.అయ్య ఏ విధంగా ద్వితీయ తృతీయ రంగాలకు తప్పించాడో, అదే

విధంగా స్వదేశంలోనే తన స్థానాన్ని నిలుపుకోవడానికి మరింత చొరవ ప్రదర్శించివలసిన అవసరం లేర్పడింది. ఎం.వి. అయ్య ఏ మాత్రం ఆలక్ష్యంగా వున్నా మొదటి స్థానంనుండి జారిపోవడం ఖాయం.

ఎం.వి.అయ్య పాలిట సింహస్వప్నమయిన ఆ వ్యక్తి వడయారు. ఆంధ్రాకు చెందిన ఎం.వి.అయ్య నిత్యావసర వస్తువుల్ని అల్ప ఆదాయం గలవారి అవసరాలను దృష్టిలో పెట్టుకుని వస్తు ఉత్పత్తిచేస్తే వడియారు మిడిల్‌క్లాసు వారి అవసరాలను, అభిలాషను దృష్టిలో పెట్టుకున్నారు. భారత దేశంలో ఎద్యుకసీ పెరగడం- రోడ్ల నిర్మాణం పెంపొందడంతో మిడిల్‌క్లాస్ నెస్సిసిటీ, ఫ్యాన్సీ- 'టు- వీలర్స్' అయ్యింది. ఫలితంగా మోటారు సైకిళ్ళకు, స్కూటర్లకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. ఈ విషయాన్ని ముందుగా గ్రహించిన వారిలో వడయారు ఒకడు. ఈ రంగంలో ప్రథమస్థానం 'బజాజ్ ఆటో' కంపెనీది! 1987లో 610 కోట్ల రూపాయల స్కూటర్లను ఉత్పత్తి చేసింది ఈ సంస్థ ఇటలీకి చెందిన సియోగ్గియో అండ్ కంపెనీ వారి స్కూటర్లు మార్కెట్‌లో బజాజ్ స్కూటర్లకు ప్రత్యామ్నాయం అయ్యేయేగాని పోటీదారు కాలేదు. ఈ విషయంలో వడయారు ముందుచూపు శ్లాఘనీయం. ఎం.వి. అయ్య "హీరో సైకిల్స్" ద్వారా గుర్తింపు పొందడం చూసిన వడయారు భారత దేశానికి చెందిన 'అట్లాస్, ఎ-వన్, టి.ఐ' సైకిల్స్ ఏజెన్సీకోసం కూడా ప్రయత్నించలేదు. ఇతర రంగాలపై దృష్టిని నిలిపాడు. స్కూటర్ల ఏజెన్సీ సంపాదించే విషయంలో కూడా తొందరపడలేదు. అందరూ బజాజ్ పియోగ్గియో కంపెనీ స్కూటర్ల ఏజెన్సీలకోసం పోటీపడుతున్న సమయంలో వడయారు 'హోండా' మోటారుసైకిల్ ఏజెన్సీకోసం ప్రయత్నించాడు. వడయారు వ్యాపారదక్షతకు ఇది మచ్చుతునకగా చెప్పుకోవచ్చు. 1985 నాటికి టు-వీలర్ స్టేటస్ సింబల్‌గాకా, నెస్సిసిటీగా మారింది. లీటర్ పెట్రోలు ఎన్ని కిలోమీటర్లు వస్తుంది- మోకానికల్ ప్రోబ్లమ్స్ ఏమిటి? అన్న విషయానికి ప్రాధాన్యత వచ్చింది. ఫలితంగా జపాన్‌కి చెందిన 'హోండా' మోటార్‌సైకిల్‌కి 'బ్లాక్' పెరిగింది. 'హోండా' ఏజెంటుగా వడయారుకి పట్టిందల్లా బంగారమయింది. ఒక సైకిల్ లేదా ఒక సబ్బు తయారు చేసి అమ్మడంవల్ల వచ్చే లాభంకన్నా ఒక మోటార్‌సైకిల్ అమ్మడంవల్ల వచ్చే లాభం కొన్ని వందలరెట్లు వుంటుంది. సైకిళ్ళు సబ్బులు

అమ్మకం ఎక్కువగా వున్నా బిజినెస్ ఆపరేషన్ కూడా అదే స్థాయిలో వ్యయభరితంగా వుంటుంది. పైపెచ్చు ఏరియా వారీగా సబ్ డీలర్లను అపాయింట్‌చేసి, వారు ఇచ్చిన డిపాజిట్లతో వడయారు వ్యాపారం నడుపుతున్నాడు–అదీ అతడి వ్యాపారదక్షత!

* * * * *

ఎటువంటి పరిస్థితులోనయినా చెదరకుండా సీరియస్‌గా వుండే అతడు ఆ క్షణాన ఉన్మాది అయ్యాడు. చేతిలోని గ్లాసుని బలంకొద్దీ ఎదురుగానున్న గోడకేసి కొట్టాడు. ఆ గ్లాసు భళ్ళున బద్దలయి కార్పెట్‌మీద చిందరవందరగా చిట్లిపడింది. ఆ మ్రోతకి ఉలిక్కిపడ్డ లేడీ సెక్రటరీ గాబారాగా ఎదురుగానున్న వ్యక్తి ముఖంలోకి చూసింది. సమాధానంగా చిద్విలాసంగా నవ్వాడతడు.

ఆ గ్లాసు బ్రద్ధలుకొట్టిన వ్యక్తి– ఎం.వి.అయ్యి. అతడి పర్సనల్ రూము చూడటానికి మినీకాటేజీలా వుంది. చిన్న బెడ్‌రూం, ముందు లాంజ్, వెనుక భోజనం ఏర్పాట్లు, ప్రక్కన అతడి తాలూకు సెక్రటరీలు– స్టెనోలు కూర్చోవడానికి చిన్నగది... ఎంతటి క్లిష్టమయిన సమస్యలనయినా అప్పటికిప్పుడు మర్చిపోయేలా చేసుకోవడం అతడికి అలవాటు. అటువంటివాడు గత ఆరు గంటలుగా సిగార్‌మీద సిగార్ కాలుస్తూ, గ్లాసు వెంబడి గ్లాసు ఎందుకు ఖాళీ చేస్తున్నాడో ఆమెకు అర్ధంగాలేదు. అతడి సమస్యల్లో పాలుపంచుకునే లేడీ సెక్రటరీగాని, స్టెనోగాని ధైర్యంచేసి అతడి ముందుకు రాలేకపోతున్నారు. కారణం– వడయారు!

అవును ముమ్మాటికి వడయారే!!

ఇండియన్ ఇండస్ట్రీయలిస్ట్ జాబితాలో మకుటంలోని మహారాజుగా నెంబరువన్ స్థానాన్ని అలంకరించిన మాదాల వెంకట్రామయ్య కీర్తి సౌధాన్ని వడయారు పునాదిసహా పెకిలిస్తున్నాడు. సూట్‌కేసుల తయారీలో భారతదేశంలో ప్రధమస్థానం 'వి.ఐ.పి' సూట్‌కేసులది– ప్రపంచ మార్కెట్‌లో తృతీయస్థానం! సూట్‌కేసుల తయారీలో ప్రధమ స్థానం అమెరికాది, ద్వితీయస్థానం జపాన్‌ది నాలుగవస్థానం తైవాన్‌ది. ఇప్పుడు వడయారు అమెరికాకు చెదిన 'శాంసోనైట్' సూట్‌కేసుల్ని భారతదేశంలో పంపిణీచేసే హక్కుల్ని తీసుకున్నాడు. కాని ప్రభుత్వం స్వదేశీ వస్తువుల్ని ప్రోత్సహించడానికి విదేశీ వస్తువుల దిగుమతిపై అధిక మొత్తంలో

పన్నులు విధించడం ద్వారా అంక్షలు పెట్టింది దీనికి విరుగుడుగా 'శాంసోనైట్ కంపెనీకి గుడ్‌విల్ చెల్లించి అదే పేరుతో సూట్‌కేసుల తయారీకి హక్కులు పొందాడు వడయారు. ఈ వ్యాపార లావాదేవీల వెనుకనున్న మాస్టర్ బ్రెయిన్ వడయారు కుమార్తె కావ్యది.

ఈ లావాదేవీలు తెలిసినప్పటినుంచి ఎం.వి.అయ్య. కంటికి కునుకు లేదు, మనసుకి కుదురులేదు.

"ఇంతింతై వటుడింతయినట్లు...." తన కళ్ళముందే ఎదిగిపోతున్న తన ప్రత్యర్థిని దెబ్బతీస్తూ తనస్థితిని పదిలపర్చుకోవడానికి గల మార్గాలను అన్వేషిస్తున్నాడు ఎం.వి. అయ్య. కాని ప్రత్యర్థి ప్రతి విషయంలోను తనకన్నా రెండడుగులు ముందు దర్శనమివ్వడంతో అతడి మొహం ఆవేశంతో– అప్పుడే ఉదయిస్తున్న సూర్యుడిలా మారింది.

*        *        *        *        *

విశాలమైన ఆవరణ, చదరంగం బల్లవలె నలుపు–తెలుపు ఫ్లోరింగ్ ఒకవైపున ఎక్సర్‌సైజ్ చేస్తున్నారు కొందరు. మరొకవైపున బాక్సింగ్ బ్యాగ్‌మీద పంచెస్ ఇస్తున్నాడు మరొకవ్యక్తి. ఆ హాలులో ఒకవైపున కాఫీబార్ వుంది. మరొకవైపు స్టాండుకి బ్లాక్‌బోర్డ్ వుంది. ఆ బోర్డ్‌మీద ఒక కాగితం పిన్‌చేసివుంది. ఆ కాగితం మధ్యలో నల్లటిచుక్క చుట్టూ వృత్తాకరారంలోగల గీతలు ఉన్నాయి. అక్కడ షూటింగ్ ప్రాక్టీస్ జరుగుతుతోంది. కాఫీబార్ దగ్గర కొంతమంది స్నాక్స్ తీసుకుంటూ పిచ్చాపాటి మట్లాడుకుంటున్నారు. అప్పుడు ఆ బిల్డింగ్ ఆవరణలోకి బాణంలా దూసుకొచ్చిందొక ఇంపోర్టెడ్ కారు. అంత వేగంతో వచ్చిన కారు సడెన్‌గా 'కారు పార్కింగ్' అన్నబోర్డ్ ఎదురుగా రెడు గీతలమధ్య చిన్నజెర్క్‌తో ఆ పటంలోనే డ్రైవింగ్‌లో అతడి స్కిల్, ఘ్రూడ్‌నెస్ బయటపడు తున్నాయి. ఆ వచ్చిన వ్యక్తి మనోహర్ – భారతదేశంలోని ప్రముఖ పారిశ్రామిక వేత్తలలో ఒకడయిన మాదాల వెంకట్రామయ్య ఏకైక కుమారుడు – యంగ్ డైనమిక్ క్లబ్ సెక్రటరీ. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్. రేపోమాపో తండ్రికి చేదోడువాదోడుగా పారిశ్రామిక రంగంలోకి దిగబోతున్నాడు.

అయిదడుగుల పది అంగుళాల ఎత్తు, సన్నటి నడుము, ఆ పైన విశాలంగా పైకి పాకిన చాతీ–ఇవేమీకావు అతడి ఆకర్షణలు, అతడి కళ్ళే పెద్ద ఆకర్షణ, అతడి రాకతో అప్పటివరకు స్తబ్ధతగావున్న ఆ క్లబ్‌కి చైతన్యం వచ్చింది.

*          *          *          *          *

ఆమెవైపు మరోసారి చూశాడు. ఎం.వి.అయ్య. గాలికి ఆమె ముంగురులు కదుల్తున్నాయి. మామూలుగా ఏ పార్టీలోనో, షాపింగ్ దగ్గరో కనపడితే అలాటి అమ్మాయి గురించి పట్టించుకునేవాడుకాదు. కాని చాలా తక్కువ మాటల్లో ఎక్కువ భావాన్ని స్ఫురించేట్టు ఆమె మాట్లాడే మాటలు, చివరికి ఆమె కూర్చున్న పొజిషన్‌లో వున్న ఠీవి అతడిని అదోరకమైన సంభ్రమంలో పడేసాయి. ఆమెలో ఏదో ఆకర్షణ అతడిని పరిమళంలా చుట్టు ముడుతోంది. పైగా అది ఫైనాన్స్ మినిస్టర్ పేషి.

చెవులదగ్గర తెల్లబడిన అతడి జుత్తు– కళ్ళకున్న దళసరి అద్దాలు అతడి వయసు ఏభైరెండు అని బయటపెడుతున్నాయి.

సన్నటి నడుము మీదనుంచి జలపాతంపైకి ఉబికినట్టున్న పైట! స్ట్రక్చర్ ఆమె స్త్రీత్వాన్ని బయట పెట్టేస్తున్నాయి. వాయిస్ మాడ్యులేషన్ థెరపీలో ఆమెకు ప్రవేశమున్నట్టుంది. ఒక్కొక్క వాక్యాన్ని అందునా ఒక్కొక్క పదాన్ని కొక్కొక్కపదాన్ని ఒక్కొక్క రకంగా ఉచ్ఛరిస్తోంది. వినేవార్ని మెస్మరైజ్ చేస్తోంది. ఆమె వున్నట్టుండి మౌనం వహించడంతో అప్పటివరకు పెద్దమనిషిగా – రిజర్వ్‌డ్ పర్సనాలిటీగా వున్న ఎం.వి.అయ్య అప్రయత్నంగా, "ఆగిపోయారేం... మాట్లాడండి" అన్నట్టుగా ఆమెవైపు చూశాడు. వ్యాపారంలో రాటుదేలిన ఎం.వి.అయ్య ఆ క్షణాన చాలా మంది అమ్మాయిలు మొహానికి మేకప్ వేసుకున్నట్టే మనసుకికూడా వేసుకుంటారని, తనప్రక్క కుర్చీలో కూర్చుని వున్న ఆమె ఆ కోవకే చెందుతుందని గ్రహించలేకపోయాడు.

"సీ మిస్టర్ వెంకట్రామయ్య!"

"ఈ అమ్మాయి నీకు తెలుసుగదా" అనడిగాడు ఫైనాన్స్ మినిస్టర్.

"తెలియదు" అన్నట్టుగా తలూపి, "ఇదే మొదటిసారి చూడటం" అన్నాడు.

"పోనీ ఈయనెవరో నీకు తెలుసా?" ఆ అమ్మాయి నుద్దేశించి అడిగారు మంత్రిగారు.

"నేను ఎం.బి.ఏ. చేశానండీ–

నాకేకాదు బిజినెస్ ఎంటర్ ప్రెన్యుయర్ ఎవరికయినా ఆదర్శ ప్రాయుడయిన వ్యక్తి ప్రక్కన కూర్చుని మాట్లాడే అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈయన జీవితం ఫండమెంటల్స్ ఆఫ్ బిజినెస్‌ని ప్రబోధిస్తాయి." అని, "బైదిబై... నా పేరు కావ్య. ఎం.బి.ఏ. చేశాను. మెరైన్ కార్పొరేషన్ పేరిట బిజినెస్ ప్రారంభించబోతున్నాను" తనను తాను పరిచయం చేసుకుంది.

"సీఫుడ్‌కి ఫారిన్ మార్కెట్ చాలా బాగుంది ప్రత్యేకించి రొయ్యలు...." అంటూ ఇంకా ఏదో చెప్పబోయాడుగాని, అతడి మాటల్ని మధ్యలోనే త్రుంచుతూ అన్నది కావ్య, "సీఫుడ్ ఎక్స్‌పోర్ట్ కాదండి–జలసమాధి అయిపోయిన ఓడల్ని పాటపాడి ఆ ఓడని, ఓడలోని వస్తువుల్ని బయటకు తీసుకొచ్చే సాహసం చేస్తున్నాను" అన్నది.

"ఓహ్– అడ్వంచర్ చేస్తున్నావమ్మాయి. కొన్ని సందర్భాలలో శ్రమకి తగిన ఫలితం దక్కకపోవచ్చు. ప్రమాదానికి గురయిన షిప్ శ్రమకి తగిన ఫలితం దక్కకపోవచ్చు. ప్రమాదానికి గురయిన షిప్ రికార్డ్– అందులో వున్న వస్తువుల విలువ– సీలెవెల్ ఇదంతా సేకరించడానికి పెద్ద రీసెర్చి వింగ్ కావాలమ్మా...." అన్నాడు.

"నా పరంగా నేను సిద్ధం. మిస్టర్‌గారి గ్రీన్‌సిగ్నల్ కావాలిఆ ప్రాజెక్టు రిపోర్టు తీసుకొచ్చాను. మీరుకూడా చూసి ఏవయినా సలహాలు ఇస్తారా?" అనడిగింది.

"సలహాలేకాదు, సహాయంకూడా చేస్తాను. ఇదిగో నా కార్డు–ఫోన్ చేసి రామ్మా" అంటూ విజిటింగ్ కార్డు అందించాడు.

"థాంక్యూ–" అంటూ ఆ కార్డు అందుకున్నది.

"ఇదిగో వెంకట్రామయ్యా... ఈ అమ్మాయి ఎవరనుకున్నావు? వడయారు కూతురయ్యా...." నవ్వుతూ అన్నాడు సెంట్రల్ ఫైనాన్స్ మినిస్టర్.

అది అతడికి లక్షవోల్ట్‌ల షాక్‌కాదు. సన్నటి జలదరింపు. ఆడవాళ్ళకి స్త్రీత్వం పెద్ద అలంకారం అయివుండవచ్చు. కాని తెలివితేటలు, ధైర్యసాహసాలు అసలుయిన ఆభరణాలని అతడి అనుభవంలోకి వచ్చింది.

పారిశ్రామికంగా అంచెలంచెలుగా ఎదిగిపోతున్న వడయారుని ఎదుర్కో వడమెలా? అని ఆలోచిస్తున్న ఎం.వి.అయ్యకి కొత్త సవాలు ఎదురవబోతోంది– అదీ ఆ వడయారు కూతుర్నుంచే!

ఆకులా కదిలిపోయిన అయ్య అప్రయత్నంగా టేబుల్‌మీద, తనకు ఎదురుగానున్న మంచినీళ్ళగ్లాసు తీసుకున్నాడు.

* * * * *

"డాడీ! మీ కాంపిటేటర్‌ని లిటరల్‌గా మంచినీళ్ళు తాగించాను."

విషయం బోధపడలేదు వడయారుకి.

"ఫైనాన్స్ మినిస్టర్ అపాయింట్ తీసుకొని వెళ్ళాను, మేమ మాట్లాడు తుండగా అక్కడికి ఎం.వి. అయ్య వచ్చారు. ఆయన వచ్చారని తెలియగానే మినిస్టరుగారు లోపలికి ఆహ్వానించారు. నన్ను హఠాత్తుగా వెళ్ళిపొమ్మని చెప్పలేరు కదా– నేనుకూడా ఆ అవకాశాన్ని వినియోగించుకొని ఆయనతో పరిచయం పెంచుకోవాలనుకున్నాను. ప్రాజెక్టు విషయం మినిష్టరుగారితో మాట్లాడుతున్నట్టే ఆయనకుకూడా తెలియ జెప్పాను. రిస్క్ తీసుకుంటు న్నావమ్మాయ్ – అంటూ ముందు వారించారు. ఆ తర్వాత నాకు ఏ సహాయ సహకారం కావలసినా ఇస్తానన్నారు. అప్పుడు మినిష్టరుగారు నేను మీ అమ్మాయినని చెప్పారు. ఆ క్షణాన ఆయన ముఖంలో మారిన రంగుల్ని చూడాలి. జీవితంలో నాకు అంతకన్న మించిన థ్రిల్లింగ్ ఇన్సిడెంట్ లేదు...." ఆమె మనసులోని ఆనందం ముఖంమీద గులాబి రంగులో స్పష్టంగా ద్యోతకమ వుతోంది.

విషయం వింటూంటే సింకింగ్ ఫీలింగ్‌కి లోనయ్యాడు వడయారు.

కాని కెరటాలు వచ్చి తీరాన్ని ఢీకొన్నట్లు అలలు అలలుగా ఎం.వి. అయ్య మొహమే ఆమెకు గుర్తువస్తోంది– మంచినీళ్ళు గ్లాసందుకున్న అతడి మొహమే ఫోటోలా ముద్రపడిపోయింది.

"దేశపు అత్యంత బలవంతమైన ప్రజ్ఞాపాటవాలున్న ఒక పారిశ్రామిక వేత్తతో చిట్టెలుక ఢీ కొనబోతోంది–" అనుకున్నాడు వడయారు. అనుకోవడమే గాదు అదేమాట అన్నాడు.

ఆ క్షణాన ఆమెకు అర్ధంగాలేదు తండ్రి మాటలలోని అంతర్యం–

* * * * *

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Na+Bharya+Koduku**

* * *